# తూర్పు ఆసియా సమిట్ (EAS) మరియు ASEAN ప్రాంతీయ ఫోరమ్ (ARF) సీనియర్ అధికారుల సమావేశం (SOM) వియంటియాన్, లావో PDR

జూన్ 09, 2024

7-8 జూన్ 2024న లావో PDRలో జరిగిన తూర్పు ఆసియా సమిట్ సీనియర్ అధికారుల సమావేశం (EAS SOM) మరియు ASEAN ప్రాంతీయ ఫోరమ్ సీనియర్ అధికారుల సమావేశం (ARF SOM)లో, కార్యదర్శి (తూర్పు), శ్రీ జైదీప్ మజుందార్, భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు.

2. 7 జూన్ 2024న జరిగిన EAS SOMకి లావో PDR డిప్యూటీ విదేశాంగ మంత్రి, హిస్ ఎక్సలెన్సీ శ్రీ థోంగ్ఫాన్ సవన్ఫెట్ అధ్యక్షత వహించారు. 18 EAS భాగస్వామ్య దేశాలు (10 ASEAN సభ్య దేశాలు మరియు ASEAN యొక్క 8 చర్చాపరమైన భాగస్వాములు ఆస్ట్రేలియా, చైనా, ఇండియా, జపాన్, న్యూజిలాండ్, RoK, రష్యా మరియు US) మరియు తిమోర్-లెస్ట్ EAS SOM లో పాల్గొన్నారు. ఇక్కడ ప్రధానంగా చర్చించబడ్డ అంశాలలో నాయకుల నేతృత్వంలోని EAS వేదికని బలోపేతం చేయడం, ఇండో-పసిఫిక్ (AOIP) విషయంలో ASEAN దృక్పథాన్ని అమలు చేయడం మరియు దక్షిణ చైనా సముద్రం, గాజా, కొరియా ద్వీపకల్పం, మయన్మార్ మరియు ఉక్రెయిన్ వంటి ప్రాంతీయ మరియు అంతర్జాతీయ సమస్యలు చర్చించబడ్డాయి.  తన జోక్యంలోభాగంగా, కార్యదర్శి (తూర్పు), ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి మరియు స్థిరత్వాన్ని పెంపొందించడానికి ప్రధాన యంత్రాంగంగా EAS పోషించిన కీలక పాత్ర గురించి ప్రముఖంగా పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ఓషన్స్ ఇనిషియేటివ్ (IPOI) మరియు AOIP మధ్య బలమైన కలయికను ఆయన పేర్కొన్నారు. 2024 జూలై 4-5 తేదీలలో ముంబయిలో జరగనున్న సముద్ర భద్రత సహకారంపై 6వ EAS సదస్సు (కాన్ఫరెన్స్ ఆన్ మారిటైమ్ సెక్యూరిటీ కోఆపరేషన్)కు భారతదేశం అందించిన ఆహ్వానాన్ని భాగస్వాములు అందరూ స్వాగతించారు.

3. 8 జూన్ 2024న జరిగిన ASEAN ప్రాంతీయ ఫోరమ్ సీనియర్ అధికారుల సమావేశం (ARF SOM)కి ARF సభ్య దేశాల యొక్క సీనియర్ అధికారులు హాజరయ్యారు మరియు ASEAN యొక్క ప్రస్తుత చైర్మన్ స్థానంలో లావో PDR అధ్యక్షత వహించింది. గత సంవత్సరంలో ARF క్రింద నిర్వహించిన కార్యకలాపాలు మరియు మార్పిడులని సమీక్షించారు మరియు సమావేశంలో భవిష్యత్తు ప్రణాళికలు మరియు కార్యాచరణల గురించి చర్చించారు. సీనియర్ అధికారులు ప్రాంతీయ మరియు అంతర్జాతీయ పరిణామాలతో పాటు సముద్రపరమైన మరియు సైబర్ భద్రతకు సంబంధించిన సమస్యలపై తమ

అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యదర్శి (తూర్పు) ఈ ప్రాంతంలో పరస్పర విశ్వాసం మరియు అవగాహనను పెంపొందించడం కోసం అభివృద్ధి చెందుతున్న ప్రాంతీయ నిర్మాణంలో ASEAN నేతృత్వంలోని యంత్రాంగాలు, మరీ ముఖ్యంగా ARF పాత్రను ప్రశంసించారు. ఉగ్రవాదం కారణంగా ఎదురయ్యే ప్రమాదాల గురించి మా ఆందోళనను పంచుకున్న ఆయన, ఈ విషయంలో సమిష్టి చర్యలు అవసరమని పిలుపునిచ్చారు. మే 2024లో ఇండోనేషియా మరియు యునైటెడ్ స్టేట్స్‌తో పాటు 15వ ARF ఇంటర్-సెషనల్ మీటింగ్ ఆన్ మారిటైమ్ సెక్యూరిటీకి భారతదేశం సహ-అధ్యక్షత వహించడాన్ని పాల్గొన్నవారు అభినందించారు. ఫిలిప్పీన్స్, పపూవా న్యూ గినియా మరియు యునైటెడ్ స్టేట్స్‌తో పాటు ఇంటర్నేషనల్ షిప్ అండ్ పోర్ట్ ఫెసిలిటీ సెక్యూరిటీ (ISPS) నియమావళిపై శిక్షణా మాడ్యూలుకి కూడా భారతదేశం నేతృత్వం వహించింది.

4. పర్యటన సందర్భంగా, కార్యదర్శి (తూర్పు) లావో PDR, జపాన్, కంబోడియా, వియత్నాం, ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్ మరియు యూరోపియన్ యూనియన్‌ల నుండి వచ్చిన తన సహచరులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. ద్వైపాక్షిక సహకారంపై సమీక్ష నిర్వహించారు మరియు ఈ సమావేశాలలో ఈ ప్రాంతం గురించిన దృక్పథాలని పంచుకున్నారు.

**న్యూఢిల్లీ**
**జూన్ 09, 2024**